మైలవరం నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాదు తో పలు గ్రామాలకు చెందిన నేతల ఆత్మీయ కలయిక. | 1

మైలవరం నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాదు తో పలు గ్రామాలకు చెందిన నేతల ఆత్మీయ కలయిక.

ఐతవరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కోలాహలంగా మారిన వసంత కృష్ణ ప్రసాదు స్వగృహం.

నారదవర్తమానసమాచారం:జి కొండూరు : ప్రతినిధి.

మైలవరం నియోజకవర్గ బీజేపీ-టీడీపీ-జనసేన పార్టీల కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నివాసంలో పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు మంగళవారం ఉదయం ఆత్మీయంగా కలిశారు.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారిని అప్యాయంగా పలకరిస్తూ మనందరం కలిసి ఐక్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదుని పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.